"మధురమైన పిల్లలూ - మాయా శత్రువు మీ ఎదురుగా ఉంది, అందుకే స్వయాన్ని చాలా-చాలా సంభాళించుకోవాలి, ఒకవేళ నడుస్తూ-నడుస్తూ మాయలో చిక్కుకున్నారంటే మీ భాగ్యానికి అడ్డుగీత గీసుకుంటారు"

ప్రశ్న:- రాజయోగీ పిల్లలైన మీ ముఖ్యమైన కర్తవ్యము ఏమిటి?

జవాబు:- చదవడము మరియు చదివించడము, ఇదే మీ ముఖ్యమైన కర్తవ్యము. మీరు ఈశ్వరీయ మతముపై ఉన్నారు. మీరు అడవులలోకేమీ వెళ్ళకూడదు. ఇంట్లో-గృహస్థంలో ఉంటూ శాంతిగా కూర్చొని తండ్రిని స్మృతి చేయాలి. అల్ఫ్ మరియు బే (భగవంతుడు మరియు రాజ్యాధికారము), ఈ రెండు పదాలలోనే మీ చదువంతా వచ్చేస్తుంది.

ఓంశాంతి. తండ్రి కూడా బ్రహ్మా ద్వారా - పిల్లలూ, గుడ్ మార్నింగ్ అని అనవచ్చు. కానీ పిల్లలు కూడా బదులు ఇవ్వవలసి ఉంటుంది. ఇక్కడ ఉన్నదే తండ్రి మరియు పిల్లల సంబంధము. కొత్తవారు ఎవరైతే ఉన్నారో, వారు ఎప్పటివరకైతే పక్కా అవ్వరో, అప్పటివరకు ఏదో ఒకటి అడుగుతూ ఉంటారు. ఇది చదువు, భగవానువాచ అని కూడా రాసి ఉంది. భగవంతుడు నిరాకారుడు. ఎవరికైనా అర్థం చేయించడానికి ఈ విషయాన్ని బాబా మంచి రీతిలో పక్కా చేయిస్తారు ఎందుకంటే అటు వైపు మాయ తీవ్రత ఉంది. ఇక్కడ అటువంటి విషయం లేదు. ఎవరైతే కల్పక్రితము వారసత్వాన్ని తీసుకున్నారో, వారు తమంతట తామే వస్తారని తండ్రి భావిస్తారు. అంతేకానీ, ఫలానావారు వెళ్ళిపోకూడదు, వారిని పట్టుకోవాలి అని కాదు. వెళ్ళిపోతే వెళ్ళిపోతారు. ఇక్కడున్నది జీవిస్తూ మరణించే విషయము. తండ్రి దత్తత తీసుకుంటారు. కొంత వారసత్వాన్ని ఇవ్వడం కోసమే దత్తత తీసుకోవడం జరుగుతుంది. పిల్లలు తల్లిదండ్రుల వద్దకు వారసత్వం పట్ల కోరికతోనే వస్తారు. షావుకారుని కొడుకు ఎప్పుడైనా పేదవానికి దత్తతగా వెళ్తారా! ఇంతటి ధనము, సంపద మొదలైనవాటన్నింటినీ వదిలి ఎలా వెళ్తారు. దత్తత అనేది షావుకారులు తీసుకుంటారు. బాబా మనకు స్వర్గ రాజ్యాధికారాన్ని ఇస్తారని ఇప్పుడు మీకు తెలుసు. వారికి చెందినవారిగా ఎందుకు అవ్వకూడదు. ప్రతి విషయంలోనూ కోరిక అయితే ఉంటుంది. ఎంత ఎక్కువ చదువుకుంటే అంత ఎక్కువ కోరిక ఉంటుంది. తండ్రి మిమ్మల్ని - అనంతమైన వారసత్వాన్ని ఇచ్చేందుకు దత్తత తీసుకున్నారని మీకు కూడా తెలుసు. తండ్రి కూడా అంటారు, మిమ్మల్నందరినీ నేను 5 వేల సంవత్సరాల క్రితం వలె మళ్ళీ దత్తత తీసుకుంటాను. మీరు కూడా అంటారు, బాబా, మేము మీ వారము. 5 వేల సంవత్సరాల క్రితం కూడా మీవారిగా అయ్యాము. మీరు ప్రాక్టికల్ గా ఎంతమంది బ్రహ్మాకుమారులు-కుమారీలు ఉన్నారు. ప్రజాపిత కూడా ప్రఖ్యాతి చెందినవారే. ఎప్పటివరకైతే శూద్రుల నుండి బ్రాహ్మణులుగా అవ్వరో, అప్పటివరకు దేవతలుగా అవ్వలేరు. మేము శూద్రులుగా ఉండేవారము, ఇప్పుడు బ్రాహ్మణులుగా అయ్యాము, తర్వాత దేవతలుగా అవ్వాలి అని పిల్లలైన మీ బుద్ధిలో ఇప్పుడు ఈ చక్రం తిరుగుతూ ఉంటుంది. సత్యయుగంలో మనం రాజ్యం చేస్తాము. కావున ఈ పాత ప్రపంచం యొక్క వినాశనం తప్పకుండా జరగనున్నది. నిశ్చయం పూర్తిగా కూర్చోకపోతే ఇక వెళ్ళిపోతారు. చాలామంది కచ్చాగా ఉన్నారు, వారు పడిపోతారు, ఇది కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది. మాయా శత్రువు ఎదురుగా నిలిచి ఉంది, కావున అది తన వైపుకు లాగేస్తుంది. తండ్రి ఘడియ-ఘడియ పక్కా చేయిస్తారు, మాయలో చిక్కుకోకండి, లేదంటే మీ భాగ్యానికి అడ్డుగీత గీసుకుంటారు. ఇంతకుముందు ఎప్పుడైనా కలిసారా? అని తండ్రే అడగగలరు. ఇంకెవ్వరికీ ఇలా అడిగే తెలివే ఉండదు. తండ్రి అంటారు, నేను కూడా మళ్ళీ గీతను వినిపించేందుకు రావలసి ఉంటుంది. వచ్చి రావణుడి జైలు నుండి విడిపించవలసి ఉంటుంది. అనంతమైన తండ్రి అనంతమైన విషయాన్ని అర్థం చేయిస్తారు. ఇప్పుడు ఇది రావణ రాజ్యము, పతిత రాజ్యము, ఇది అర్ధకల్పము నుండి ప్రారంభమయ్యింది. రావణుడికి 10 తలలను చూపిస్తారు, విష్ణువుకు నాలుగు భుజాలను చూపిస్తారు. ఇటువంటి మనుష్యులెవ్వరూ ఉండరు. ఇక్కడ ప్రవృత్తి మార్గాన్ని చూపించడం జరుగుతుంది. ఇది లక్ష్యము-ఉద్దేశ్యము, విష్ణువు ద్వారా పాలన జరుగుతుంది. విష్ణుపురిని కృష్ణపురి అని కూడా అంటారు. శ్రీకృష్ణుడికైతే రెండు భుజాలనే చూపిస్తారు కదా. మనుష్యులైతే ఏమీ అర్థం చేసుకోరు. తండ్రి ప్రతి విషయాన్ని అర్థం చేయిస్తారు. అదంతా భక్తి మార్గము. ఇప్పుడు మీకు జ్ఞానం ఉంది, నరుడి నుండి నారాయణుడిగా అవ్వడమే మీ లక్ష్యము-ఉద్దేశ్యము. ఈ గీతా పాఠశాల ఉన్నదే జీవన్ముక్తిని ప్రాప్తించుకోవడం కోసము. బ్రాహ్మణులైతే తప్పకుండా కావాలి. ఇది రుద్ర జ్ఞాన యజ్ఞము. శివుడిని రుద్రుడు అని కూడా అంటారు. ఇప్పుడు తండ్రి అడుగుతున్నారు, జ్ఞాన యజ్ఞము శ్రీకృష్ణుడిదా లేక శివునిదా? శివుడిని పరమాత్మ అనే అంటారు, శంకరుడిని దేవత అని అంటారు. వారేమో శివుడిని మరియు శంకరుడిని కలిపేసారు. ఇప్పుడు తండ్రి అంటారు, నేను వీరిలోకి ప్రవేశించాను. పిల్లలైన మీరు బాప్ దాదా అని అంటారు. వారు శివశంకర్ అని

అంటారు. జ్ఞాన సాగరుడైతే ఒక్కరే.

బ్రహ్మ నుండి విష్ణువుగా జ్ఞానం ద్వారా అవుతారని ఇప్పుడు మీకు తెలుసు. విష్ణు నాభి నుండి బ్రహ్మ వెలువడినట్లుగా చిత్రము కూడా యథార్థంగా తయారుచేస్తారు. దీని అర్థాన్ని కూడా ఎవరూ అర్థం చేసుకోలేరు. బ్రహ్మకు చేతులలో శాస్త్రాలను చూపించారు. ఇప్పుడు శాస్త్రాల సారాన్ని తండ్రి కూర్చుని వినిపిస్తారా లేక బ్రహ్మనా? వీరు కూడా మాస్టర్ జ్ఞాన సాగరునిగా అవుతారు. ఇకపోతే, చిత్రాలు ఎన్నో తయారుచేసారు, అవేవీ యథార్థమైనవి కావు. అవన్నీ భక్తి మార్గానికి సంబంధించినవి. మనుష్యులలో 8-10 భుజాలు కలిగినవారు ఎవ్వరూ ఉండరు. అది కేవలం ప్రవృత్తి మార్గాన్ని చూపించారు. రావణుడి అర్థాన్ని కూడా తెలియజేశారు - అర్ధకల్పం రావణ రాజ్యము, రాత్రి. అర్ధకల్పం రామరాజ్యము, పగలు. తండ్రి ప్రతి విషయాన్ని అర్థం చేయిస్తారు. మీరందరూ ఒక్క తండ్రి పిల్లలు. తండ్రి బ్రహ్మ ద్వారా విష్ణుపురిని స్థాపన చేస్తారు మరియు మీకు రాజయోగాన్ని నేర్పిస్తారు. తప్పకుండా సంగమములోనే రాజయోగాన్ని నేర్పిస్తారు. ద్వాపరములో గీతను వినిపించారంటే, ఇది తప్పు అవుతుంది. తండ్రి సత్యము తెలియజేస్తారు. చాలామందికి బ్రహ్మ యొక్క, శ్రీకృష్ణుడి యొక్క సాక్షాత్కారం కలుగుతుంది. బ్రహ్మను శ్వేత వస్త్రధారిగా చూస్తారు. శివబాబా అయితే బిందువు. బిందువు సాక్షాత్కారం జరిగినా ఏమీ అర్థం చేసుకోలేరు. మేము ఆత్మ అని మీరంటారు, ఇప్పుడు ఆత్మను ఎవరు చూసారు, ఎవ్వరూ చూడలేదు. ఆత్మ బిందువు. దానిని అర్థం చేసుకోగలరు కదా. ఎవరు ఏ భావనతో ఎవరిని పూజిస్తారో, వారికి వారి సాక్షాత్కారమే జరుగుతుంది. ఒకవేళ వేరే రూపాన్ని చూసినా కూడా తికమకపడతారు. హనుమంతుడిని పూజించినట్లయితే వారికి అతనే కనిపిస్తారు. గణేశుని పుజారికి గణేశుడే కనిపిస్తారు. తండ్రి అంటారు, నేను మిమ్మల్ని ఇంతటి ధనవంతులుగా తయారుచేసాను, వజ్ర-వైఢూర్యాల మహళ్ళు ఉండేవి, మీ వద్ద లెక్కలేనంత ధనం ఉండేది, మీరిప్పుడు అదంతా ఎక్కడ పోగొట్టుకున్నారు? ఇప్పుడు మీరు నిరుపేదలుగా అయ్యారు, భిక్షం అడుక్కుంటున్నారు. తండ్రి అయితే చెప్పగలరు కదా. ఇప్పుడు పిల్లలైన మీరు అర్థం చేసుకుంటారు, తండ్రి వచ్చారు, మనం మళ్ళీ విశ్వానికి యజమానులుగా అవుతాము. ఈ డ్రామా అనాదిగా తయారై ఉన్నది. ప్రతి ఒక్కరూ డ్రామాలో తమ పాత్రను అభినయిస్తున్నారు. కొందరు ఒక శరీరాన్ని వదలి వెళ్ళి మరొకటి తీసుకుంటారు, ఇందులో ఏడవవలసిన విషయం ఏముంది. సత్యయుగంలో ఎప్పుడూ ఏడవరు. ఇప్పుడు మీరు మోహజీతులుగా అవుతున్నారు. ఈ లక్ష్మీ-నారాయణులు మొదలైనవారు మోహజీత్ రాజులు. అక్కడ మోహం ఉండదు. తండ్రి అనేక రకాల విషయాలను అర్థం చేయిస్తూ ఉంటారు. తండ్రి నిరాకారుడు. మనుష్యులైతే వారిని నామ-రూపాలకు అతీతమైనవారు అని అంటారు. కానీ నామ-రూపాలకు అతీతమైన వస్తువు ఏమైనా ఉంటుందా. ఓ భగవంతుడా, ఓ గాడ్ ఫాదర్ అని అంటారు కదా. మరి నామ రూపాలు ఉన్నాయి కదా. లింగాన్ని శివ పరమాత్మ, శివబాబా అని కూడా అంటారు. బాబా అయితే తప్పకుండా ఉన్నారు కదా. బాబాకు తప్పకుండా పిల్లలు కూడా ఉంటారు. నిరాకారుడిని నిరాకార ఆత్మయే బాబా అని పిలుస్తుంది. మందిరాలకు వెళ్ళినప్పుడు వారిని శివబాబా అని అంటారు, మళ్ళీ ఇంటికి వచ్చి తండ్రిని కూడా బాబా అని అంటారు. మనం వారిని శివబాబా అని ఎందుకు అంటున్నాము అనే అర్థాన్ని అర్థం చేసుకోరు. తండ్రి అతి గొప్ప చదువును రెండు పదాలలో చదివిస్తారు - అల్ఫ్ మరియు బే (భగవంతుడు మరియు రాజ్యాధికారము). అల్ఫ్ ను స్మృతి చేసినట్లయితే బే - రాజ్యాధికారము మీది అవుతుంది. ఇది చాలా పెద్ద పరీక్ష. మనుష్యులు పెద్ద పరీక్షను పాస్ అయితే అంతకుముందు చదివిన చదువు ఏమైనా గుర్తుంటుందా. చదువుతూ-చదువుతూ చివరికి సారం బుద్ధిలోకి వచ్చేస్తుంది. ఇది కూడా అటువంటిదే. మీరు చదువుతూ వచ్చారు. అంతిమంలో మళ్ళీ తండ్రి అంటారు, మన్మనాభవ, అప్పుడు దేహం యొక్క అభిమానం తెగిపోతుంది. ఈ మన్మనాభవ యొక్క అలవాటు ఏర్పడినట్లయితే అంతిమంలో కూడా తండ్రి మరియు వారసత్వము గుర్తుంటుంది. ఇదే ముఖ్యమైనది, ఎంత సహజము. ఆ చదువులో కూడా ఇప్పుడు ఏమేమో చదువుతున్నారు. రాజును బట్టి ఆచారము నడిపిస్తారు. ఒకప్పుడు మణ్, శేరు, పావు యొక్క లెక్క నడిచేది. ఇప్పుడైతే కిలో మొదలైనవి ఏమేమో వెలువడ్డాయి. ఎన్నో వేర్వేరు ప్రాంతాలు ఏర్పడ్డాయి. ఢిల్లీలో ఏ వస్తువైతే రూపాయికి శేరు దొరుకుతుందో, అది బొంబాయిలో శేరు రెండు రూపాయలకు దొరుకుతుంది, ఎందుకంటే ప్రాంతాలు వేర్వేరు. మేము మా ప్రాంతానికి ఏమైనా కరువు రానిస్తామా అని ప్రతి ఒక్కరూ భావిస్తారు. ఎన్ని గొడవలు మొదలైనవి జరుగుతాయి, ఎంత గందరగోళం ఉంది.

భారత్ ఎంత సంపన్నముగా ఉండేది, తర్వాత 84 జన్మల చక్రం తిరుగుతూ దివాలాకోరుగా అయిపోయింది. వజ్రతుల్యమైన జన్మను గవ్వల వెనుక ఎందుకు వృధా చేసుకోవడము... అని అంటారు. తండ్రి అంటారు, మీరు గవ్వల వెనుక ఎందుకు మరణిస్తున్నారు. ఇప్పుడు తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోండి, పావనంగా అవ్వండి. ఓ పతిత-పావనా రండి, పావనంగా తయారుచేయండి అని పిలుస్తారు కూడా. కావున - ఒకప్పుడు పావనముగా

ఉండేవారని, ఇప్పుడు అలా లేరని దీనితో ఋజువు అవుతుంది. ఇప్పుడు ఉన్నదే కలియుగము. తండ్రి అంటారు, నేను పావన ప్రపంచాన్ని తయారుచేస్తాను, అప్పుడు పతిత ప్రపంచము తప్పకుండా వినాశనమవుతుంది, అందుకే ఈ మహాభారత యుద్ధము ఉంది, అది ఈ రుద్ర జ్ఞాన యజ్ఞము నుండి ప్రజ్వలితమయ్యింది. ఈ వినాశనమవ్వడము కూడా డ్రామాలో రచించబడి ఉంది. మొట్టమొదట అయితే బాబాకు సాక్షాత్కారము జరిగింది. ఇంత పెద్ద రాజ్యం లభిస్తుంది అన్నది చూసారు, అప్పుడు ఎంతో సంతోషము కలగడం మొదలయ్యింది, తర్వాత వినాశనం సాక్షాత్కారము కూడా చేయించారు. మన్మనాభవ, మధ్యాజీభవ. ఇవి గీతలోని పదాలు. గీతలోని కొన్ని-కొన్ని పదాలు సరైనవి. తండ్రి కూడా అంటారు, మీకు ఈ జ్ఞానాన్ని వినిపిస్తాను, ఇది తర్వాత కనుమరుగైపోతుంది. లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉన్నప్పుడు ఇతర ధర్మాలేవీ ఉండేవి కావని ఎవ్వరికీ తెలియదు. ఆ సమయంలో జనాభా ఎంత తక్కువగా ఉంటుంది, ఇప్పుడు ఎంత ఉంది. కావున ఈ మార్పు జరుగుతుంది. తప్పకుండా వినాశనం కూడా జరగాలి. మహాభారత యుద్ధం కూడా ఉంది. తప్పకుండా భగవంతుడు కూడా ఉంటారు. శివ జయంతిని జరుపుకుంటున్నారంటే, మరి శివబాబా వచ్చి ఏం చేసారు? అది కూడా తెలియదు. ఇప్పుడు తండ్రి అర్థం చేయిస్తున్నారు, గీత ద్వారా శ్రీకృష్ణుడి ఆత్మకు రాజ్యం లభించింది. గీతను మాత-పిత అని అంటారు, దాని ద్వారా మీరు మళ్ళీ దేవతలుగా అవుతారు, అందుకే చిత్రంలో కూడా ఇలా చూపించారు - శ్రీకృష్ణుడు గీతను వినిపించలేదు, శ్రీకృష్ణుడు గీతా జ్ఞానం ద్వారా రాజయోగాన్ని నేర్చుకొని ఆ విధంగా అయ్యారు, రేపు మళ్ళీ శ్రీకృష్ణుడిగా ఉంటారు. వారేమో శివబాబాకు బదులుగా శ్రీకృష్ణుడి పేరును వేసేసారు. కనుక తండ్రి అర్థం చేయిస్తారు, మీ లోపల ఈ విషయాన్ని పక్కా నిశ్చయం చేసుకోండి, ఎవ్వరూ తప్పుడు మాటలు వినిపించి మిమ్మల్ని పడేయకూడదు. చాలా విషయాలు అడుగుతారు - వికారాలు లేకుండా సృష్టి ఎలా నడుస్తుంది? అది ఎలా జరుగుతుంది? అరే, అది నిర్వికారీ ప్రపంచముగా ఉండేదని స్వయం మీరే అంటారు. సంపూర్ణ నిర్వికారీ అని అంటారు కదా, మరి వికారాల విషయం ఎలా ఉంటుంది? అనంతమైన తండ్రి నుండి అనంతమైన రాజ్యాధికారం లభిస్తుందని ఇప్పుడు మీకు తెలుసు, మరి అటువంటి తండ్రిని ఎందుకు స్మృతి చేయకూడదు? ఇది ఉన్నదే పతిత ప్రపంచము. కుంభమేళాకు ఎన్ని లక్షల మంది వెళ్తారు. అక్కడ ఒక నది గుప్తముగా ఉందని అంటారు. ఇప్పుడు నది గుప్తముగా ఉండగలదా? ఇక్కడ కూడా గోముఖాన్ని తయారుచేసారు. గంగ ఇక్కడికి వస్తుంది అని అంటారు. అరే, గంగ తన దారిలో తాను ప్రవహిస్తూ సముద్రములోకి వెళ్తుందా లేక ఇక్కడ మీ వద్దకు పర్వతం మీదకు వస్తుందా. భక్తి మార్గంలో ఎన్ని ఎదురుదెబ్బలు ఉన్నాయి. జ్ఞానము, భక్తి, ఆ తర్వాత వైరాగ్యము. ఒకటి హద్దు వైరాగ్యము, ఇంకొకటి అనంతమైనది. సన్యాసులు ఇళ్ళు-వాకిళ్ళను వదిలి అడవులలో ఉంటారు, ఇక్కడ అటువంటి విషయం లేదు. మీరు బుద్ధి ద్వారా మొత్తం పాత ప్రపంచాన్ని సన్యసిస్తారు. రాజయోగీ పిల్లలైన మీ ముఖ్యమైన కర్తవ్యము, చదవడము మరియు చదివించడము. ఇప్పుడు రాజయోగమనేది అడవులలో ఏమైనా నేర్పించబడుతుందా. ఇది స్కూలు. శాఖలు తెరవబడుతూ ఉంటాయి. పిల్లలైన మీరు రాజయోగాన్ని నేర్చుకుంటున్నారు. శివబాబా ద్వారా చదువుకున్న బ్రాహ్మణ-బ్రాహ్మణీలు నేర్పిస్తారు. ఒక్క శివబాబాయే కూర్చుని అందరికీ ఏమైనా నేర్పిస్తారా. ఇది పాండవ గవర్నమెంటు. మీరు ఈశ్వరీయ మతముపై ఉన్నారు. ఇక్కడ మీరు ఎంత శాంతిగా కూర్చున్నారు, బయటైతే ఎన్నో గొడవలు ఉన్నాయి. తండ్రి అంటారు, 5 వికారాలను దానం ఇచ్చినట్లయితే గ్రహణం తొలగిపోతుంది. నా వారిగా అయినట్లయితే నేను మీ కామనలన్నింటినీ పూర్తి చేస్తాను. ఇప్పుడు మనం సుఖధామానికి వెళ్తామని, దుఃఖధామానికి నిప్పు అంటుకోనున్నదని పిల్లలైన మీకు తెలుసు. పిల్లలు వినాశనం యొక్క సాక్షాత్కారాన్ని కూడా పొందారు. ఇప్పుడు సమయం చాలా తక్కువ ఉంది, అందుకే స్మృతియాత్రలో నిమగ్నమైనట్లయితే వికర్మలు వినాశనమవుతాయి మరియు ఉన్నత పదవిని పొందుతారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి యొక్క వారసత్వానికి పూర్తి అధికారాన్ని తీసుకునేందుకు జీవిస్తూ మరణించాలి. దత్తత అవ్వాలి. ఎప్పుడూ మీ ఉన్నతమైన భాగ్యానికి అడ్డుగీత గీసుకోకూడదు.

2. ఎటువంటి తప్పుడు విషయాలను విని సంశయంలోకి రాకూడదు. నిశ్చయమనేది కొద్దిగా కూడా చలించకూడదు. ఈ దుఃఖధామానికి నిప్పు అంటుకోనున్నది, అందుకే దీని నుండి మీ బుద్ధియోగాన్ని తొలగించాలి.

వరదానము:- సమయమనుసారంగా మీ భాగ్యాన్ని స్మరణ చేసుకుంటూ సంతోషం మరియు ప్రాప్తులతో నిండుగా అయ్యే స్మృతి స్వరూప భవ

భక్తిలో స్మృతి స్వరూప ఆత్మలైన మీ స్మృతిచిహ్న రూపంలో భక్తులు ఇప్పటికీ మీ ప్రతి కర్మ యొక్క విశేషతను స్మరణ చేసుకుంటూ అలౌకిక అనుభవాలలో మైమరిచిపోతున్నారంటే, మరి మీరు ప్రాక్టికల్ జీవితములో ఎన్ని అనుభవాలను ప్రాప్తి చేసుకొని ఉంటారు! కేవలం ఎటువంటి సమయమో, ఎటువంటి కర్మనో అటువంటి స్వరూపం యొక్క స్మృతిని ఇమర్జ్ రూపములో అనుభవము చేయండి, అప్పుడు చాలా విచిత్రమైన సంతోషము, విచిత్రమైన ప్రాప్తుల యొక్క భాండాగారముగా అయిపోతారు మరియు హృదయం నుండి 'పొందాల్సినదేదో పొందేసాను' అన్న ఈ అనంత స్వరమే వెలువడుతుంది.

స్లోగన్:- నంబర్ వన్ లోకి రావాలంటే కేవలము బ్రహ్మ తండ్రి అడుగులలో అడుగులు వేస్తూ వెళ్ళండి.